# 10

## మతశాఖ కాని క్రైస్తవ్యం:

# వివరణ అవసరం లేదు

బాప్తిస్మము పాపక్షమాపణ "నిమిత్తమని" పేతురు ప్రసంగంలో ప్రకటింపబడిన మాట (అపొ. 2:38) భావం ఎంత ఖచ్చితంగాను, ద్వంద అర్థం లేక ఎంత స్పష్టంగా ఉందంటే – ఆంగ్ల పదాలు "unto" మరియు "into" ("నిమిత్తము," "లోనికి") అనే వాటియంత స్పష్టంగా ఉంది. మారుమనస్సు, బాప్తిస్మమనే షరత్తుల మీద రక్షణ యివ్వ బడినట్టు విస్తారంగా ఉన్న పేతురు శ్రోతలలో ప్రతి ఒక్కరు గ్రహించారనేది నిస్సందేహం. వారిలో ఏ ఒక్కరు కూడా దాని భావాన్ని అపార్థం చేసుకోరు. eis అనే మాటకు పేతురు "because of" లేక "in token of" అనే భావం యివ్వడం, దానికి ముందు ఎన్నడు గాని లేక అప్పటినుండి ఏ గ్రీకువానిచేత గాని యివ్వబడని భావమైయుంటుంది. ద్వంద అర్థం లేని పేతురు యొక్క ప్రసంగాన్ని ఆ విస్తారమైన శ్రోతల సమూహం గ్రహించడం మాత్రమే కాకుండ, యెరూషలేములో మతశాఖలకు సంబంధించని ఆ కూడిక వెంట వచ్చిన వందల కొలది సంవత్సరాలు, భాష యొక్క విద్యార్థుల్లో ఏ ఒక్కడును, విచారణ చేసిన ఆ ఆత్మలకు ఆ రెండు షరత్తుల మీద పాపక్షమాపణను పేతురు యిస్తున్నట్టు ఎన్నడూ చూడ తప్పిపోయి ఉండరని నేను తలంచుతున్నాను. భాషను ఉపదేశించే ప్రతి ఉపాధ్యాయుడును, అనేక వందల సంవత్సరాలుగా అలాగే ఉపదేశించి ఉంటాడని మనం రూఢిగా చెప్పవచ్చు.

ఇన్ని సంవత్సరాలుగా భాష ఒకే అర్థం యివ్వడమనే వాస్తవం – ఈ వ్యాఖ్యానం సత్యమనే దానికి బలమైన రుజువుగా ఉంటుంది. ఈ వ్యాఖ్యానము నేటి అనేకమంది పండితులు యిచ్చే వ్యాఖ్యానానికి అనుగుణంగా ఉందనే వాస్తవంచే దాని హెచ్చుతగ్గులు లేని స్థితి ప్రత్యేకంగా బలపరచబడుతుంది.

ఒక వ్యక్తి మతశాఖల సభ్యుడైయున్నందున ఈ సిద్ధాంతాన్ని నమ్మకపోవచ్చు మరియు ఉపదేశింపకపోవచ్చు. ఏదియెలాగున్నా, ఒకడు కేవలం క్రైస్తవుడుగా మాత్రమే ఉండవచ్చు – మతశాఖలు లేని క్రైస్తవుడు, పేతురువంటి క్రైస్తవుడు – బైబిలు ఏమి చెప్పుతుందో దానినే ఉపదేశించే క్రైస్తవుడై ఉండకూడదా?

యెరూషలేము మీటింగులో జరిగిన కార్యాల మీదనే మనం ఆలోచిస్తున్నాం. ఎందుకంటే, తన అనుచరులందరు అదే సత్యాన్ని మాట్లాడాలని మరియు వారందరు ఏక మనస్సును ఏక తాత్పర్యమును కలిగియుండాలనేది మన ప్రభువు యొక్క వాంఛయై ఉంది. యెరూషలేము కూడికలో వివరింపబడిన ఈ ముఖ్యమైన విషయాలకు సంబంధించి విభజింపబడడంలో న్యాయమైన ఏ కారణం లేదు. వాటిపై మనం పార్టీలుగా విభజింప

బడినట్టయితే, మనయందు అది క్షమింపబడనిదై, ప్రభువునకు నమ్మకస్థులం కానివారమని అది చూపుతుంది. పరిశుద్ధాత్మచే నడిపింపబడిన దైవ ప్రేరేపితులైన అపొస్తలులచే ఆ తొలి మీటింగులో ఉపదేశింపబడినట్టు, ప్రత్యేకించి మనం బాప్తిస్మాన్ని గూర్చి ఆలోచిస్తున్నాం. పరిశుద్ధాత్మ పరలోకంనుండి సరిక్రొత్తగా వచ్చి నడిపించిన ఈ విషయంలో, యథార్థ హృదయంగలవారు మార్గంలో ఒక “చీలికను” తెచ్చి వేరైపోయారు. విభజనకు యిక్కడ బైబిలు సంబంధమైన ఏ కారణం లేకపోయినా, ఈ విభజనకు స్పష్టమైన ఏదో ఒక సాకు ఉండవచ్చు.

పాపులకు యేసును గూర్చి బోధించాలి, ఆయనను మానవ రక్షకుడుగా చూపించాలి, ఆయన వారి కొరకు మృతినొంది తిరిగి లేపబడినట్టును, పరలోకంలో ఆయన రాజులకు రాజుగాను, ప్రభువులకు ప్రభువుగాను ప్రతిష్ఠింపబడినట్టును ఉపదేశింపబడాలని యథార్థ హృదయులందరు నమ్ముతారు. (మృతుడై) సిలువ వేయబడినవాడై మరల బ్రదికిన ఈ ప్రభువును గూర్చిన జ్ఞానం రక్షింపబడని హృదయాలలోనికి వెళ్లి తమ పాపముల విషయమై వారిని ఒప్పించి, నశించిన వారి స్థితిని గూర్చి వారిని ఒప్పించాలనే విషయంతో ఈ నిష్కపటులైన హృదయాలన్నీ అంగీకరిస్తాయి. ఇలా విశ్వసించిన, ఒప్పింపబడిన హృదయాలన్నీ మారుమనస్సు పొందాలని – అంటే, వారి గత జీవిత విధానాన్ని నిరాకరించి, వారి పాపములనుండి మరలి – యేసు ప్రభువని అనుసరించడానికి హృదయపు నిశ్చయతతోను, సంపూర్ణ చిత్తంతోను తీర్మానించుకొని దైవికమైన బాప్తిస్మమనే ఆజ్ఞయందు ఆయనకు లోబరచుకొనడం అవసరమని కూడా ఈ నమ్మదగిన హృదయాలు అంగీకరిస్తాయి. రక్షింపబడని ఆత్మల్లో ఉన్న ఈ విశ్వాసం, దైవ చిత్తానుసారమైన దుఃఖముతో కలిసినదై మారుమనస్సునకు వారిని నడిపిస్తుందనియు, రక్షణ కొరకైన యేసుమీద ఆధారపడే రూఢియైన నమ్మకాన్ని అది పెంచుతుందనియు అంగీకరింపబడింది. యేసు ప్రభువనియు, క్రీస్తనియు “రూఢిగా” ఎరగడానికి ఫలితంగా మారుమనస్సు కలుగు తుందనియు అంగీకరించబడింది. దైవ చిత్తానుసారమైన దుఃఖము మరియు క్రీస్తును గూర్చిన జ్ఞానం కలిగించే మారుమనస్సుల ద్వారా, మన తండ్రియైన దేవుని మీదను మన ప్రభువైన యేసు క్రీస్తు మీదను నమ్మికయుంచడం, ఆధారపడడం అనే స్థితికి ఆత్మ వచ్చి చేరుకుంటుంది. ఆలాటి వ్యక్తి, తార్సువాడైన సౌలులా తన స్వభావాన్ని “వదలుకొని” “–ప్రభువా, నే నేమి చేయవలెను?” అని అడుగుతాడు (అపొ. 22:10). ఇలా తన స్వభావాన్ని “వదలుకొని,” విరిగి నలిగిన హృదయం నిజంగానే మారినదైయుండి, ప్రభువు కోరిన దేనినైనా చేయడానికి సిద్ధంగా ఉంటుంది.

ఇంకా మనం ఏమి చెప్పాలి? ప్రభువైన యేసుకు నమ్మకంగా ఉన్న నిజమైన హృదయాలు యింతవరకు అంగీకరించి, బాప్తిస్మమనే అంశంపై శాఖలుగా లేక వర్గాలుగా విడిపోతాయా? వారి మధ్య ఏ విభజనయు ఉండకూడదని ప్రభువు కోరుకుంటే వారు ఎట్లు అలా ఉండగలరు? పైన వర్ణింపబడిన ఆలాటి ఆత్మలకు, “–మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి ...” అని పేతురు చెప్పాడు (అపొ. 2:38). తన స్వభావాన్ని “వదలుకొని,” సంపూర్ణంగా ప్రభువునకు లోబరచుకోగోరిన సౌలుతో అననీయ యిలా అన్నాడు: “గనుక నీవు తడవు

చేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుము" (అపొ. 22:16బి). విశ్వాసంవలనను, దైవ చిత్తాను సారమైన దుఃఖంవలనను, దేవుని మీదను క్రీస్తు మీదను ఆనుకొనడానికి తమ స్వభావాన్ని వదలుకొని మారుమనస్సు పొందినవారికి – దైవ ప్రేరేపితులైన ఉపదేశకులు ఏమైతే చెప్పారో అదే చెప్పి, విషయాన్ని అక్కడ విడిచిపెట్టడానికి మనం యిష్టపడుతున్నామా?

అలా చేయడంవలన నీ పక్షాన్ని (పార్టీని) వదలుకోవలసి వస్తుందని నీవు భయపడుతున్నావా? పరిశుద్ధుల యొక్క ఐక్యత కంటె అధికంగా నీవు నీ పక్షాన్ని ప్రేమిస్తున్నావా? ప్రభువుని ఆనందింపజేయడానికి బదులు నీవు నీ పక్షానికే అంటుకొని ఉండగోరతావా? బాప్తిస్మం విషయంలో తన బాధ్యతను గూర్చి పరిశుద్ధాత్మ చెప్పిన మాటలనే విరిగి నలిగి, లోబరచుకొనేవారికి నేను తెలియజేయగోరుతున్నాను. అతడు దానిని గ్రహించేలా శ్రమ తీసుకోడానికి యిష్టపడతాను. మనకు తెలిసినంతమట్టుకు, వందలకొలది సంవత్సరాలుగా, ఏ ఒక్కడును విఫలుడు కాలేదు.

సరళమైన మాటలకు పెక్కు భాగాలుగల వివరణ మీద సిద్ధాంతాన్ని నీవు అవలంభిస్తున్నావా? మతశాఖల విభజనకు ఒకరు కనపరచే భక్తి శ్రద్ధలే సాకుగా చెప్పవచ్చు. మతశాఖల విధానంలో క్రైస్తవులు ఎన్నడు ఏకమైయుండరు, ప్రభువైన యేసు ఎన్నడు ఆనందించడు ఆయన ప్రార్థన ఎన్నడు ఫలించదు. ఈ రెండింటి మధ్య మనం ఏదైన ఒకదాన్ని కోరుకోవాలి. "మీరు ఎవని సేవించెదరో" కోరుకొనండి (యెహోషువ 24:15బి). యథార్థ హృదయులు మతశాఖల విధానాన్ని వదలివేయాలి. క్రైస్తవుడుగా ఉండాలనేది – కేవలం క్రైస్తవుడుగా మాత్రమే – ఏమీ తక్కువ గాకుండ, ఏమీ ఎక్కువ కాకుండ – ఉండే అతి గొప్ప అవకాశం మానవ హృదయాల ముందు ఉంచబడింది.